తొలి సమయం

శనివారం । 11 । జూలై । 2026

## పచ్చదనమే అభివృద్ధి-ఎమ్మెల్యే ఆదేశాలతో వనమహోత్సవ కార్యక్రమము

**- వనమహోత్సవంలో ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలి**

**తొర్రూరు చైర్మన్ పిలుపు**



**తొలి సమయం-తొర్రూరు,జులై 10;**

పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి  ఆదేశానుసారం శుక్రవారము తొర్రూరు పట్టణంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలనే సంకల్పంతో పట్టణంలోని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ...వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తొర్రూరు మున్సిపాలిటీ ఎల్లప్పుడూ ముందుంటుంది. పచ్చదనమే పట్టణ అభివృద్ధికి నిజమైన గుర్తింపు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించడం తమ సామాజిక బాధ్యతగా భావించాలి అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, కౌన్సిలర్లు భవానీ లత, ముద్దసాని సురేష్, జయమ్మ ఉప్పలయ్య, కర్నె నాగరాజు, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం ఘనంగా ముగింపు

**గ్రామాభివృద్ధికి వార్డు సభ్యులు వారధులుగా నిలవాలిప్రజలకు జవాబుదారీతనంతో పనిచేయాలి**

**ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి**



**తొలి సమయం, మరిపెడ, జూలై 10**

గ్రామపంచాయతీల బలోపేతం, గ్రామీణాభివృద్ధి లక్ష్యాల సాధనలో వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమని మరిపెడ మండల ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గిరిపురం గ్రామపంచాయతీ పరిధిలోని రైతు వేదికలో పలు రోజులుగా నిర్వహించిన గ్రామపంచాయతీ వార్డు సభ్యుల ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం చివరి రోజు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి శిక్షణ పొందిన వార్డు సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ వ్యవస్థ ప్రజాస్వామ్యానికి పునాది వంటిదని, ప్రజలు ఎన్నుకున్న వార్డు సభ్యులు గ్రామాభివృద్ధికి వారధులుగా నిలవాలని అన్నారు. గ్రామస్థుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, గ్రామసభల్లో చర్చించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాల్సిన అవసరం ఉందని సూచించారు. పంచాయతీరాజ్ చట్టాలు, గ్రామపంచాయతీల అధికారాలు, విధులు, గ్రామసభల నిర్వహణ, వార్షిక కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన, ప్రభుత్వ నిధుల వినియోగంలో పాటించాల్సిన నిబంధనలు, గ్రామ స్థాయిలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ, ఘన-ద్రవ వ్యర్థాల నిర్వహణ, పన్నుల వసూళ్లు, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాల అమలు వంటి అనేక అంశాలపై సభ్యులకు సమగ్ర అవగాహన కల్పించినట్లు తెలిపారు. వార్డు సభ్యులు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను కేవలం పుస్తకాలకే పరిమితం చేయకుండా గ్రామాల్లో ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన వార్డు సభ్యులకు ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులతో కలిసి సర్టిఫికెట్లను అందజేశారు. శిక్షణ పూర్తి చేసిన సభ్యులను అభినందిస్తూ, భవిష్యత్తులో గ్రామాల అభివృద్ధికి మరింత సమర్థవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గిరిపురం సర్పంచ్ నీలా సైదులు మాట్లాడుతూ, కొత్తగా ఎన్నికైన వార్డు సభ్యులకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, గ్రామాభివృద్ధిలో ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని అన్నారు. శిక్షణలో ట్రైనర్లు రామోజీ, ప్రణయ్, వెంకన్న, సుమన్, దేవయ్యలు పంచాయతీరాజ్ వ్యవస్థ, గ్రామస్థాయి పరిపాలన, ప్రజాప్రతినిధుల బాధ్యతలు, ప్రభుత్వ పథకాల అమలు, గ్రామసభల నిర్వహణ తదితర అంశాలపై వివరంగా శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు విజిత, రాజోద్దీన్, అశోక్, నేహా తరణం, సృజన, ఉమేష్, పావని, ఆపరేటర్లు ఉమా, ఉమేష్‌తో పాటు ఆయా గ్రామాల వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం చివర్లో శిక్షణలో పాల్గొన్న వార్డు సభ్యులు ప్రభుత్వ అధికారులు అందించిన అవగాహన తమ విధుల నిర్వహణలో ఎంతో దోహదపడుతుందని పేర్కొంటూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్త కమిషనర్‌తో బిఆర్ఎస్ నేతల భేటీ పట్టణ సమస్యలపై చర్చించి వినతి



**తొలి సమయం పెబ్బేరు జులై 10**

పెబ్బేరు మున్సిపల్ కమిషనర్‌ను బీఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్లు మరియు బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులు మర్యాదపూర్వకంగా కలిసి పట్టణంలో నెలకొన్న పలు ప్రజా సమస్యలు, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలు, తాగునీటి సరఫరా, రోడ్లు, డ్రైనేజీతో పాటు ఇతర అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బుసిరెడ్డి శివ ప్రసాద్ రెడ్డి, శంకర్ నాయుడు, మన్యం, సాయి, సహదేవుడు, నరేష్, మహేష్, , రాములు, ఎల్లయ్య, గోనెల గణేష్ తదితర బీఆర్ఎస్‌నాయకులు పాల్గొన్నారు.

## పెబ్బేరు పిహెచ్సిలో డాక్టర్లు స్టాఫ్ కొరత ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ  చేయాలి

**- సిపిఎం డిమాండ్**

**తొలి సమయం పెబ్బేరు జూలై 10**

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)సీపీఎం పెబ్బేరు మండల కమిటీ ఆధ్వర్యంలో పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం( పీహెచ్ ) సిపిఎం ప్రతినిధి బృందం శుక్రవారం జూలై 10న సర్వే నిర్వహించడం జరిగింది పెబ్బేర్ హాస్పటల్లో డాక్టర్ పోస్టులు రెండు ఉండాలి ప్రస్తుతం ఆ రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి ఆ స్థానంలో సబ్ సెంటర్లు పర్యవేక్షణ చేయాల్సిన డాక్టర్ పీహెచ్సీలో డ్యూటీ చేస్తున్నారు ఆ డాక్టర్కు ఏడు సబ్ సెంటర్లు మండలంలో ఉన్నాయి ఆ సబ్ సెంటర్ లను నిర్వహించడంలో ఇబ్బందులుఎదురవుతున్నాయి గతంలో ఔట్సోర్సింగ్ డాక్టర్లు పనిచేసేవారు ఇప్పుడుఎవరూ లేకపోవడంతో రెండు డాక్టర్ రెగ్యులర్ పోస్టులు పెండింగ్ లో ఉన్నాయి ప్రస్తుతం హాస్పటలు 30 పడకల ఆసుపత్రిగా పనులు జరుగుతున్నాయి వెంటనే 30 పడకల హాస్పిటల్ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేశారు స్టాఫ్ నర్స్ లు నాలుగు పోస్టులు ఇక్కడ అవసరం ఉండగా ఇద్దరు మాత్రమే పని చేస్తున్నారు వీరికి పని భారం పెరిగింది ఆస్పత్రి మొత్తంలో ఆరు బెడ్స్ మాత్రమే ఉన్నాయి రోగులకు సరిపడా బెడ్స్ లేకపోవడంతో రోగులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు రోజు హాస్పిటల్ కు ఓపి 100 నుండి 150 వరకు రోగులు వస్తున్నారు డాక్టర్లు లేకపోవడం తో ఉన్న డాక్టర్కు పని భారం పెరిగింది పెబ్బేరు చుట్టుపక్కల




గ్రామాల నుంచి వచ్చే రోగులకు కనీస సౌకర్యాలు లేకపోవడంతో ప్రైవేట్ హాస్పటల్ కు వెళుతూ వేల రూపాయలు ఖర్చు చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఖాళీ పోస్టులను భర్తీ చేసి రెగ్యులర్ డాక్టర్లను నియమించి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు 30 పడకల హాస్పిటల్ ను వెంటనే పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని పేద ప్రజల ఆరోగ్య సేవలను మెరుగుపరచాలని ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులను భర్తీ చేయాలని మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మండ్ల రాజు సిపిఎం శాఖ కార్యదర్శి మాజీ ఎంపీటీసీ జి బాలయ్య సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వెంకట్ రాములు మండల నాయకులు ఆర్ భాస్కర్ ఆర్ దేవన్న పి ఉషన్న తదితరులు పాల్గొన్నారు.

## దంతాలపల్లిలో టిపియూఎస్ సభ్యత్వ నమోదు

**-51% పి ఆర్ సి, సిపిఎస్ రద్దు, ఓపిఎస్ అమలు చేయాలని డిమాండ్**



**తొలి సమయం-దంతాలపల్లి,జులై 10**

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం టిపియుఎస్ మండల అధ్యక్షుడు బండా శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో దంతాలపల్లి మండలంలోని వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**ప్రధాన డిమాండ్లు:** 51% పిఆర్‌సి ని వెంటనే ప్రకటించాలి. పెండింగ్ లో ఉన్న 6 డిఎ లను విడుదల చేయాలి. మేనిఫెస్టో ప్రకారం సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను అమలు చేయాలి. విద్యాశాఖలో 190 జీఓను వెంటనే అమలు చేయాలి. కేజీబీవీ,ఎస్ఎస్ఎ ఉద్యోగులకు సమ్మె కాలపు వేతనం + మినిమం టైం స్కేల్ అమలు. పెండింగ్ బిల్లులన్నింటినీ వెంటనే విడుదల చేయాలి. ఉద్యోగ, ఉపాధ్యాయుల హెల్త్ కార్డుల్లో పారదర్శకత పాటించాలి. దశల వారీ ఉద్యమంలో భాగంగా జులై 14న జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాకు పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మహేందర్, సంఘ బాధ్యులు హరిబాబు,టిపియుఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నాగిరెడ్డి పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై పెబ్బేరు పోలీసుల ప్రత్యేక డ్రైవ్

**తొలి సమయం పెబ్బేరు జులై 10**

70కి పైగా వాహనాలను నిలిపివేసి అవగాహన  నిబంధనలు ఉల్లంఘిస్తే సీజ్ చేస్తామని ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ హెచ్చరికరూ.50 వేల వరకు జరిమానాలు విధింపుపెబ్బేరు, వనపర్తి జిల్లా: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై పోలీసులు ప్రత్యేక తనిఖీ కార్యక్రమం చేపట్టారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట, సుభాష్ చౌరస్తా వద్ద వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు నెంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న 70కి పైగా వాహనాలను గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం వాహనదారులకు రహదారి భద్రత, మోటారు వాహన చట్టంలోని నిబంధనలపై అవగాహన కల్పించారు. నిబంధనలకు అనుగుణంగా నూతన నెంబర్ ప్లేట్లు ఏర్పాటు చేయించి, వాటి ప్రాధాన్యాన్ని వివరించిన తర్వాత వాహనాలను విడుదల చేశారు. ఈ ప్రత్యేక తనిఖీల్లో వివిధ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు మొత్తం రూ.50 వేల వరకు జరిమానాలు విధించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ, నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని అన్నారు. ఇలాంటి వాహనాలను నేర కార్యకలాపాలకు వినియోగించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ముఖ్యంగా దొంగతనాలు, ఇతర నేరాల దర్యాప్తులో నెంబర్ ప్లేట్లు కీలకంగా ఉపయోగపడతాయని తెలిపారు. అలాగే హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపేవారిపై కూడా కఠిన చర్యలు



తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే వాహనాలను సీజ్ చేసి, మోటారు వాహన చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. పోలీస్ శాఖకు సంబంధం లేని వ్యక్తులు తమ వాహనాలపై పోలీస్  అని, అలాగే మీడియాకు సంబంధం లేని వారు ప్రెస్  అని స్టిక్కర్లు లేదా బోర్డులు ఏర్పాటు చేసుకోవడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. అలాంటి వాహనాలు గుర్తించినట్లయితే వాటిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుని సీజ్ చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా నెంబర్ ప్లేట్లపై అనుమతి లేని డిజైన్లు, చిత్రాలు, గుర్తులు లేదా చదవడానికి



ఇబ్బంది కలిగించే విధంగా రాతలు ఉండకూడదని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా స్పష్టంగా కనిపించే నెంబర్ ప్లేట్లను మాత్రమే ఉపయోగించాలనివాహనదారులకు సూచించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించి, నెంబర్ ప్లేట్లు, హెల్మెట్ వంటి భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ కోరారు. ఈ ప్రత్యేక తనిఖీ కార్యక్రమంలో ఎస్సై దివ్యారెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటింటికి తిరిగి అవగాహన సర్ కార్యక్రమం



**తొలి సమయం పెబ్బేరు జూలై 10**

ఈరోజు సర్ కార్యక్రమంలో భాగంగా పెబ్బేర్ పట్టణంలో5 6వా వార్డ్ లో ప్రతి ఇంటికి తిరిగి సర్ కార్యక్రమం ముక్య ఉద్దేశం చెప్పడం జరిగింది ఇట్టి  కార్యక్రమంలో  బీఆర్ఎస్ పట్టణ పార్టీ అద్యక్షుడు వి దిలీప్ కుమార్ రెడ్డి మరియు మాజీ కౌన్సిలర్లు రామకృష్ణ చిన్నయెల్లా రెడ్డి సహదేవ్ రమేష్ గౌడ్ మోహన్ బలరామ్ సురేష్  శ్రీనివాస్ రెడ్డి బసవరాజ్ గౌడ్ నాగి రెడ్డి సురేష్  అఖిలచారి కరణ్        పోల్గొన్నారు